



# కరపత్రం

SINCE 2014

బుధవారం మే 28 2025 | సంపుటి :0 | సంచిక :223 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## నాడు పటేల్ మాటలు విని ఉంటే..
## పహల్గాం దాడి జరిగేది కాదు: ప్రధాని మోదీ

- 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే
- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది

భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, పేజి 12లో

# భూభారతి పేద రైతులకు చుట్టం: సీఎం రేవంత్‌రెడ్డి

**భూభారతి, ఇందిరమ్మ ఇళ్లపై ఆయన సమీక్ష నిర్వహించారు.**



హైదరాబాద్: భూభారతి.. పేద రైతులకు చుట్టమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భూభారతి, ఇందిరమ్మ ఇళ్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మంత్రులు, అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలు పర్యవేక్షించాలన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణకు కమిటీలు వేయాలని ఆదేశించారు.

“ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి. ఇటుకల తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కరించాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి. ఈనెల 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలి. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను జూన్ 1కి అందించాలి”అని సీఎం దిశానిర్దేశం చేశారు. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని, నకిలీ విత్తనాల విక్రేతలపై అవసరమైతే పీడీ యాక్ట్‌పెట్టాలని సీఎం సూచించారు.




- మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వల్లే సిర్పూర్‌కు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ ఆరోపించారు.
- తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్: కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయం తుమ్మిడిహట్టి ప్రాజెక్టు అని, తుమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించినా కోనప్ప మాట్లాడలేదని విమర్శించారు.
- తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనిపై కోనప్పతో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.
- మే 28న ఉదయం 11 గంటలకు తుమ్మిడిహట్టి దగ్గరకు రావాలని కోరారు.
- కోనప్పను ఏ పార్టీ చేర్చుకోవడం లేదని, ఆయన అన్ని పార్టీలు తిరిగారని హరీష్ అన్నారు.
- కవిత కొత్త పార్టీ పెడుతున్నారని, ఆ పార్టీలో కోనప్ప చేరాలని కోరుతున్నానని, అందుకు తాను కవితకు విజ్ఞప్తి చేస్తానని పేర్కొన్నారు.




- మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు: కవిత జూన్ 2న కొత్త పార్టీ పెట్టబోతోంది.
- షర్మిల తరహాలో తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయనున్నారని అంచనా.
- కేసీఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని రఘునందన్ రావు ఆరోపణ.
- కవిత ‘దెయ్యాలు’ వ్యాఖ్యలపై విమర్శ: పదేళ్లు ‘దెయ్యాల’తో రాజకీయం ఎందుకు చేశారని ప్రశ్నించారు.

మెదక్ ఎంపీ రఘు నందన్ రావు మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జూన్ 2న కొత్త పార్టీ పెట్టబోతోందని అన్నారు. పార్టీ పెట్టి షర్మిల తరహాలో తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయనుందని అన్నారు.
మంగళవారం తుఫ్రాన్ లో పర్యటించిన ఎంపీ రఘునందన్ రావు.. బీఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై జోస్యం చెప్పారు. కేసీఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. తండ్రీ కూతుళ్ల మధ్యవర్తులెందుకని ఈ సందర్భంగా విమర్శించారు.



## సింగరేణి జాగృతి ఆవిర్భావం..
### బహుజనులు, యువతకు ప్రాధాన్యం కల్పిస్తామన్న కవిత

లక్ష్యం: కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సింగరేణి సంస్థను కాపాడటమే ధ్యేయంగా పనిచేస్తుంది.
టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ, బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ కార్యాచరణ ఉంటుంది.

2 లో

## పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనం..
## తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు



పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఇవాళ్టి నుంచి మూడు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

2 లో

## కొండాపూర్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి..
## ఐటీ కారిడార్‌లో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు



2 లో

# అహల్యాబాయి జయంతి



– చేనేత కార్మికుల మధ్య ఘనంగా వేడుకలు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

మహారాణి అహల్యాబాయి హెూల్కర్ జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని,మంగళవారం నగరంలోని చేనేత సహకార సంఘంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అహల్యాబాయి హెూల్కర్ సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు గుద్దేటి రామకృష్ణ,నగర పద్మశాలి సంఘ నూతన అధ్యక్షులు పెంట దత్తాద్రి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వారితో పాటు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ,సంస్థ నాయకులు సబ్బని ప్రసాద్,సంఘ నాయకులు బూస శ్రీనివాస్,దోర్నాల రాజు,బొట్టు వెంకటేష్, లోల రాజేందర్ గురుస్వామి,ఇప్పకాయల కిషోర్,యెర్రగుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు అహల్యాబాయి హెూల్కర్ ధైర్య సాహసాలను,ప్రజా సంక్షేమం కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు.చేనేత కార్మికుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉంటామని,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

# ఏర్గట్లలో లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**కరపత్రం ప్రతినిధి ఏర్గట్ల,మే 27 :**

మండల కేంద్రం ఏర్గట్లలో పలువురు లబ్ది దారులకు మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అందజేశారు.గ్రామానికి చెందిన ఇస్తారి సంతోష్,దొబ్బల భూమేష్ ,ఏనుగంటి శ్రీనిజ లకు ముగురికి కలిపి రూ. 1,35000 రూపాయల చెక్కులు అందచేసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,లబ్ది దారులు ఆరోగ్యం బాగు లేక కార్పొరేట్ దవాఖాన ల్లో వైద్యం చేయుంచుకున్నారని,లబ్ది దారులు వైద్య చికిత్స కోసం అయిన హాస్పిటల్ ఖర్చుల బిల్లులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టి తీసుకు రావండతో చెక్కులు మంజూరి అయ్యాయాని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ నాయకులు పన్నాల నర్సారెడ్డి,బోర్రన్న,చిన్న బాలయ్య, దోబ్బల చిన్న కిషన్,మునిమాణిక్యం అజయ్,చిన్న లక్ష్మణ్,చిన్న భూమన్న,సహదేవ్,చిన్న రాజేశ్వర్ సలీం,లక్ష్మణ్ మారుతి,సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ నాట్య గురువు పురస్కారాన్ని అందుకున్న నవనీత గౌడ్



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ శివాని నృత్య కళాశాల గురువు తాళ్లపల్లి నవనీత గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది.హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో సిరాజ్ డాన్స్,ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారతీయ కళా వైభవం -2025 కార్యక్రమంలో నాట్య గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జి డా.బుర్గుల మధుసుదన్,సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ,ప్రొడ్యూసర్,నటి డా.రాజ కౌశిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ ను చాటుకున్న వారిని ఘనంగా సన్మానించారు.ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన నవనీత గౌడ్ కు ఉత్తమ నాట్య గురువు పురస్కారం అందుకున్నారు. రవీంద్రభారతిలో నవనీత గౌడ్ తన శివాని అకాడమి ఆధ్వర్యలో చిన్నారులు భరతనాట్యం,కూచిపూడిలో పాల్గొని తమ ప్రతిభను చాటారు.నవనీత గౌడ్ శివాని నాట్యమండలిని నెలకొల్పి చిన్నారులకు నృత్యంలో శిక్షణ ఇస్తూ వారిని జిల్లా,రాష్ట్ర స్థాయిలో పోటీలకు పంపి మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు.అలాగే ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో చదివే చిన్నారులకు భరత నాట్యం,కూచి పూడి నృత్యాల తరగతులు నిర్వహిస్తూ చిన్నారులను నృత్యంలో మంచి గుర్తింపు తెస్తున్నారు.నాట్య గురువు నవనీత గౌడ్ ను రాష్ట్ర స్థాయి నాట్య గురువు పురస్కారం దక్కడం పట్ల జిల్లా ప్రజలు,ప్రముఖులు,కళాకారులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం..

## బహుజనులు, యువతకు ప్రాధాన్యం కల్పిస్తామన్న కవిత

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. ఇవాళ తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు.

సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

# కొండాపూర్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి..

## ఐటీ కారిడార్‌లో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నగరవాసులకు ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించేవారికి ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొండాపూర్‌కు వెళ్లే అత్యాధునిక మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ నిర్మాణం దాదాపు పూర్తయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జూన్ మొదటి వారంలో పైవంతెన ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రయాణ సమయం కూడా ఆదా కానుంది.

ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది. ప్రయాణ సమయం ఆదాతో పాటు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా వేగంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. కొండాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్.. అక్కడి నుంచి కొండాపూర్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు గచ్చిబౌలి వద్ద ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లే వెసులుబాటు కలుగుతుంది.

# పహల్గాంలో క్యాబినెట్ భేటీ.. పోస్టు పెట్టిన సీఎం ఒమర్ అబ్దుల్లా

జమ్మూకశ్మీర్‌లో పహల్గాం ఉగ్రదాడితో దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురైన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఘటనాస్థలంలో ప్రత్యేక క్యాబినెట్ సమావేశం జరిగింది. పిరికిపంద చర్యలకు తాము ఏమాత్రం భయపడబోమనే సందేశాన్ని పంపుతూ జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఈ సమావేశాన్ని నిర్వహించింది. ఈ ప్రభుత్వ హాయంలో వేసవి రాజధాని శ్రీనగర్, శీతాకాల



రాజధాని జమ్ము వెలుపల ఇలా మంత్రులు భేటీ కావడం ఇదే తొలిసారి అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు.

ప్రకృతి అందాలకు నెలవైన పహల్గాంలోని బైసరన్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు బలయ్యారు. దాంతో అప్పటినుంచి పర్యాటకుల రాక తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో పర్యాటకంపైనే ఆధారపడిన, ఉగ్రదాడితో భీతావహులైన స్థానిక ప్రజలకు సంఘీభావంగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు సీఎం మీడియాకు వెల్లడించారు. "మేం ప్రజల ధైర్యానికి సెల్యూట్ చేస్తున్నాం. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు పహల్గాంకు వచ్చాం. ఆ దిశగా చర్యలు కొనసాగుతాయి" అని అన్నారు. పహల్గాం క్లబ్‌లో జరిగిన మీటింగ్ దృశ్యాలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. "ఉగ్రవాదుల పిరికిపంద చర్యలకు ఏ మాత్రం భయపడేదిలేదనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చేందుకే ఇక్కడకు వచ్చాం. జమ్మూకశ్మీర్ దృఢంగా నిలుస్తుంది" అని ఆ పోస్టులో రాసుకొచ్చారు.

2009 నుంచి 2014 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా ఆయన ఉత్తర కశ్మీర్‌లోని గురెజ్, మచిల్, తాంగ్‌ధర్, జమ్మూప్రాంతంలోని రాజౌరీ, పూంఛ్‌లోనూ ఇలా క్యాబినెట్ సమావేశాలు నిర్వహించారు. ప్రధాని మోదీ అధ్యక్షత వహించే నీతిఆయోగ్ సమావేశాన్ని ఇక్కడ నిర్వహించాలని అభ్యర్థించారు. ఈ తరహా చర్యలు స్థానిక ప్రజల్లో భయాలను తొలగిస్తాయని ఆయన విశ్వసిస్తున్నారు.

# లాలూ ఫ్యామిలీకి కంగ్రాట్స్.. వచ్చి కలుస్తానని తేజస్వీకి మాటిచ్చా: మమత



కోల్‌కతా: ఆర్జేడీ నేత, బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ తండ్రయ్యారు. ఆయన సతీమణి రాజశ్రీ యాదవ్ కోల్‌కతాలోని ఓ ఆస్పత్రిలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని మంగళవారం ఉదయాన్నే 'ఎక్స్' వేదికగా ప్రకటించిన తేజస్వీ యాదవ్.. బేబీతో ఉన్న ఫొటోను షేర్ చేసుకున్నారు. తాజాగా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆస్పత్రికి వెళ్లి లాలూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు చెప్పారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆమె 'ఎక్స్'లో షేర్ చేశారు.

"తేజస్వీ యాదవ్ సతీమణి రాజశ్రీ యాదవ్ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. వారి ఆనందంలో పాలుపంచుకోవడం నాకు ఆనందంగా ఉంది. ఆ దంపతులతో పాటు లాలూ జీ కుటుంబానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆశీస్సులు. ఈ రోజు వారిని కలవడం ఆనందంగా ఉంది. తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. రాజశ్రీ కోల్‌కతాలో ఉన్న విషయం నాకు తెలుసు. అంతేకాకుండా తేజస్వీ కూడా తనకు బిడ్డ పుట్టిన విషయాన్ని నిన్న సాయంత్రం తెలిపారు. వస్తానని మాట ఇచ్చి.. ఈరోజు నేను ఆస్పత్రికి వెళ్లి కలిశాను. ఈ చిన్నారి గొప్పగా ఎదిగి ఆ కుటుంబానికి అదృష్టంగా, ఆశాకిరణంగా మారాలని ఆకాంక్షిస్తున్నా" అని దీదీ తన పోస్టులో పేర్కొన్నారు.

# నాడు పటేల్ మాటలు విని ఉంటే..

## పహల్గాం దాడి జరిగేది కాదు: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళు న్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# కవిత కొత్త పార్టీ పెడుతుంది.. కోనప్ప ఆ పార్టీలో చేరాలి: ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్

మొదటి పేజీ తరువాయి

మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వల్లే సిర్పూర్ కు అన్యాయం జరిగిందన్నారు ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్. కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయం తుమ్మడి హట్టి ప్రాజెక్టు అని చెప్పారు. తుమ్మిడి హట్టి నుంచి ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించినా కోనప్ప మాట్లాడలేదన్నారు. తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మించడానికి కాంగ్రెస్ సర్కారు సిద్దంగా ఉందన్నారు. దీనిపై కోనప్పతో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. దమ్ముంటే మే 28న 11 గంటలకు తుమ్మిడి హట్టి దగ్గరకు రావాలన్నారు.

కోనప్పను ఏ పార్టీ చెర్చుకోవడం లేదు ఇప్పటికే కోనప్ప అన్ని పార్టీలు తిరిగారు. కవిత కొత్త పార్టీ పెడుతుంది. ఆ పార్టీలో కోనప్ప చేరాలని కోరుతున్నా. కోనప్పను పార్టీలో చేర్చుకోవాలని కవితకు నేను రిక్వెస్ట్ చేస్తా. మొనగాన్ని కాబట్టే నేను కోనప్పను ఓడించాను. ఆ పార్టీలో చేరాలని చెబుతున్నా అని పాల్వాయి హరీశ్ అన్నారు.

ఇక మీదట తను రాజకీయాల్లో ఇండిపెండెంట్?గానే కొనసాగుతానని, కాంగ్రెస్ పార్టీకి తొమ్మిది నెలలుగా దూరంగా ఉన్నానని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మే 26న అన్నారు. 9 నెలలుగా అధికార కార్యక్రమాలకు తనను పిలవలేదని, పార్టీకి రాజీనామా ఇంకెందుకని అన్నారు. కాంగ్రెస్ నాయకత్వం క్యాడర్?ను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పోడు భూముల సాగు చేస్తున్న రైతులకు మంత్రి సీతక్క అండగా నిలవడం లేదన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో పత్తి కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్?కు రాజీనామా విషయం చెప్పకుండానే పార్టీకి దూరమని ప్రకటించారు.

# జూన్ 2న కవిత కొత్త పార్టీ.. షర్మిల తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర: ఎంపీ రఘునందన్ రావు

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ చుట్టూ దెయ్యాన్నాయన్న కవిత.. పదేళ్లుగా దెయ్యాల మధ్య రాజకీయం ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. గెలిచినప్పుడు దేవుడయ్యాడు ఇపుడుదయ్యం అయ్యాడు ఎందుకో చెప్పాలని ఈ సందర్భంగా ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న వ్యవహారాలపై ఇంతకు ముందు కూడా ఎంపీ రఘునందన్ రావు కామెంట్ చేసిన విషయం తెలిసిందే. కవిత కాంగ్రెస్ లోకి వెళ్తుందని, షర్మిళ తరహాలోనే కవిత కూడా బయటకు వస్తుందని గతంలో వ్యాఖ్యానించిన రఘునందన్ రావు.. ఈ సారి ఏకంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజునే కవిత పార్టీ పెడుతుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏదైనా స్పష్టమైన సమాచారం ఉండి చేశారా లేక రాజకీయ విమర్శల్లోనే భాగమా అనేది భవిష్యత్తులో కవిత తీసుకోబోయే నిర్ణయాన్ని బట్టి అర్థమవుతుంది.

# పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఇవాళ్టి నుంచి మూడు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్‌తోపాటు రాజన్న సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఆయా జిల్లాల్లో ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు సముద్రమట్టానికి 7.6కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఎత్తు పెరిగే కొద్దీ దక్షిణ దిక్కుకు వాలి ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

బుధవారం జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, జనగాం జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. గురువారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. గంటలకు 40 కి.మీ ఉనంచి 50 కి.మీ వేగంతో ఈదురుగాలు వీచే అవకాశమున్నట్లు పేర్కొంది. రాగల మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశముంది.

# చైనా తేరే తుకుడే హెూంగే ఇన్షా అల్లా ఇన్షా అల్లా

**- చైనాలోని నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా గొంతెత్తిన మూలవాసులు**
**- తొమ్మిది ముక్కలుగా విడిపోనున్న జన చైనా**

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

చైనా ఒక సామ్రాజ్యవాద దేశం. చైనా కమ్యూనిస్టు పార్టీ ఆ దేశ పాలక పార్టీ. చైనా కమ్యూనిస్టు పార్టీ ఒక మతం అయితే, ఆ మతానికి దేవుడు మావో జెడుంగ్.

**- చైనా తన చుట్టుపక్కల ఉన్న చిన్న చిన్న దేశాలను ఆక్రమించుకుంటూ ఒక సామ్రాజ్యవాద దేశంగా మారిపోయిందని, చైనాలోని కమ్యూనిస్టు పార్టీ ఒక నరహంతక పార్టీ అని, చైనాకు ప్రవక్త లాంటి మావో ఒక టెర్రరిస్ట్ అని నెదర్లాండ్స్ లో నివసిస్తున్న చైనాకు చెందిన మూలవాసి, గిరి పుత్రుడు అబ్దుర్ రహీం గెనీ మీడియా సమావేశాలలో గొంతు ఎత్తి తిరుగుబాటు స్వరం వినిపిస్తున్నాడు**

అబ్దుర్ రహీం గెనీ చైనాలోని జిన్ జియాంగ్ ప్రావిన్స్ కు చెందిన అక్సు ప్రాంత నివాసి.
గెనీ చైనాలోని అతి పురాతన ఉయ్ గర్ తెగకు చెందిన మూలవాసి. అతని కుటుంబ సభ్యులు 9 మందిని, ఇంకా లెక్కలేనంతమంది ప్రజలను "రీ ఎడ్యుకేషన్ సెంటర్" లలో పెట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నారని, వారి జాడ తెలియడం లేదని గెనీ చైనాలోని కమ్యూనిస్టు పార్టీ అరాచకాలను ప్రపంచానికి చాటుతున్నాడు.

**- చైనాలో మత ప్రచారం సంగతి దేవుడెరుగు,కనీసం ఇంట్లో ప్రార్థన చేసుకునే స్వేచ్ఛ కూడా లేదని,ముస్లిం లను చైనా కమ్యూనిస్టు పార్టీ అతి ఘోరంగా అణచి వేస్తున్నదని అబ్దుర్ రహీం గెనీ చైనా పై తిరుబాటు చేస్తున్నాడు**

2024 సంవత్సరంలో నెదర్లాండ్స్ లోని హేగ్ లో చైనా వ్యతిరేక ప్రదర్శనలు చేశాడు. ఐక్యరాజ్యసమితి కార్యాలయం ముందు చైనా వ్యతిరేక ప్రదర్శనలు చేస్తే అక్కడి ప్రభుత్వం అతన్ని అరెస్టు చేసింది.
అయినా తన ప్రజల కొరకు చైనా ప్రజల కొరకు తన పోరును మరింత ఉధృతం చేస్తున్నాడు.

**- చైనాలో లెక్కలేని జాతి సమూహాలు ethnic groups ఉన్నాయి**

చైనాలో కమ్యూనిస్టు పార్టీ తప్ప ఏ ఇతర రాజకీయ పార్టీ ఉండదు ఉండడానికి వీలు లేదు.చైనాలో ఉన్నది కమ్యూనిస్టు నియంతృత్వ



ప్రభుత్వం మాత్రమే.చైనాలో ప్రజాస్వామ్యం లేదుచైనాలోని సంఘటనలు అరాచకాలు ఎన్నో చరిత్ర గర్భంలో కలిసిపోయాయి.చైనాలో ప్రజాస్వామ్యం లేదు, వాక్ స్వాతంత్రం లేదు, ప్రజా హక్కులు లేవు. ప్రజలు తమ అవసరాల కొరకు హక్కుల కొరకు గొంతెత్తి అడిగే స్వేచ్ఛ లేదు.

**- ఈ స్థితిని నిరసిస్తూ చైనాలోని విద్యార్థి లోకం 1989 సంవత్సరములో 7 వారాలపాటు చైనా రాజధాని బీజింగ్ లోని తియానన్ మెన్ స్క్వేర్ లో ప్రజాస్వామ్యం కొరకు ప్రదర్శనలు జరిపారు**

4 జూన్ 1989 సంవత్సరంలో చైనాలోని నియంతృత్వ కమ్యూనిస్టు పార్టీ యుద్ధ ట్యాంకులతో, మారణాయుధాలతో ప్రదర్శన కారులపై దాడి చేసింది. ప్రదర్శన కారులపైకి యుద్ధ ట్యాంకులను నడిపి వేలాది మందిని నలిపి నలిపి చంపింది. తుపాకులతో కాల్చి చంపింది కమ్యూనిస్టు పార్టీ. ఎంత మంది చనిపోయారో లెక్క లేదు. వేల మంది ప్రజాస్వామ్య వాదులను కిరాతకంగా చంపింది చైనా కమ్యూనిస్టు పార్టీ.ఈ మారణ కాండ Fourth June Incident గా ప్రసిద్ధి చెందింది.

**- చైనా ఇనుప తెర వెనకాల ఏం జరుగుతోంది?**

చైనా కమ్యూనిస్టు పార్టీ పాలన, నియంతృత్వానికి ప్రతిరూపమని ప్రసిద్ధి చెందింది. చైనా లోపల జరుగుతున్న సామాజిక సంఘటనలు ఏవి ప్రపంచం దృష్టికి రావు. అక్కడ మీడియా స్వేచ్ఛ లేదు, వాక్ స్వాతంత్రం లేదు, పౌర హక్కులు లేవు, ప్రదర్శనలు చేసే స్వేచ్ఛ లేదు, అసలు ప్రజాస్వామ్య హక్కులే లేవు. అక్కడ కమ్యూనిస్టు పార్టీ తప్ప ఇంకొక పార్టీ కూడా లేదు. అటువంటి నియంతృత్వ అరాచక కమ్యూనిస్టు పార్టీ విదేశాలలో ప్రజా హక్కుల గురించి మాట్లాడడం ఒక వింత.

**- నియంతృత్వ చైనా కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా ఒక చాందస మతంగా మారిపోయింది. దీనికి కమ్యూనిస్టు మతం అని విమర్శకులు అంటుంటారు**


చైనాలో కమ్యూనిస్టు పార్టీ చెప్పిందే వేదం. ఎదురు మాట్లాడే స్వేచ్ఛ లేదు. అటువంటి కమ్యూనిస్టు పార్టీకి మావో ఒక దేవుని లాగా మారిపోయాడు.

**- ఆ "మావో" పేరుతో మన భారత దేశంలో**




**చివరికి సిపిఐ (మావో) పార్టీ రూపుదిద్దుకోవడం ఒక వింత మాత్రమే కాదు, మన దేశానికి అవమానం**

చైనాలోని ఉయ్ గర్ జన సమూహానికి చెందిన మూలవాసి అబ్దుల్ రహీం గెనీ, నియంతృత్వ చైనాకు వ్యతిరేకంగా గళం విప్పి చేస్తున్న పోరాటం ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నది.చైనా పట్ల ప్రపంచం దృష్టి మారింది.దానికి భారత పాకిస్తాన్ తాజా సంఘర్షణ కూడా ఒక కారణంగా మారింది.చైనా శక్తి బలుపు కాదని, కేవలం అది ఒక వాపు మాత్రమేనని ప్రపంచం గుర్తించింది. పాకిస్తాన్ ఇస్లామిక్ జిహాద్ శక్తులకు వ్యతిరేకంగా భారతదేశం జరిపిన "ఆపరేషన్ సింధూర్" తో భారత ఆయుధ శక్తి లోకానికి తెలిసిపోయింది. పాకిస్తాన్ కు చైనా సరఫరా చేసిన అన్ని రకాల ఆయుధాలు "సీమ టపాకాయల" మాదిరిగా విఫలం చెందిన తీరును లోకం గమనించింది. చైనా విమానాలు, చైనా మిసైల్లు, చైనా రాడార్లు అన్నీ కూడా భారత ఆయుధ పాటవం ముందు నీరుగారిపోయాయి.దీనితో చైనా పట్ల ఉన్న భయం తొలగిపోయింది. చైనా శక్తి డొల్లతనం బయట పడడం వల్ల ప్రపంచం చైనా బలహీనతలను గమనించింది. చైనా వ్యతిరేక గొంతులన్నీ ఇప్పుడు శక్తి కూడ తీసుకుని గొంతిత్తుతున్నాయి.చైనాలో మూలవాసులు,ఆది వాసులు, గిరి పుత్రులు, జన సమూహాలు, అణగారిపోయిన జాతులు ఇప్పుడు గొంతెత్తి చైనా నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటం




ప్రారంభించాయి. చైనా తమ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలను అమానుషంగా "ఒకే చైనా" One చైనా పాలసీతో సామ్రాజ్యవాద దేశంగా మారిపోయింది. చైనాకు ఆనుకొని ఉన్న హాంకాంగ్ లాంటి చిన్న చన్న దేశాలను కూడా కబలించిన చైనా మన భారత దేశంలోని ప్రాంతాలను కూడా కబళించడానికి చేయని ప్రయత్నం లేదు.మామూ బతికున్న కాలంలో భారత్తో యుద్ధం చేసి కాశ్మీర్ లడక్ లోని వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని కూడా ఆక్రమించిన విషయం మనందరికీ తెలుసు.
జన చైనా గా తనను తాను అభివర్ణించుకునే దుర్జన చైనా దుర్నీతికి కాలం చెల్లినట్టే కనిపిస్తున్నది.
చైనా కమ్యూనిస్టు పార్టీ ఉక్కు బిడికిలితో నలిగిపోయిన ప్రజలు ఇప్పుడు తమ హక్కులను తమ స్వపరిపాలనను కోరుకుంటున్నారు.చైనాలో ఎక్కడికక్కడ తిరుగుబాటు పోరాటాలు నడుస్తున్నాయి.
ఈ నిజాలేవీ చైనా బయట ప్రపంచానికి తెలియనివ్వదు.చైనాలో పత్రికా స్వాతంత్రము మీడియా స్వాతంత్ర్యం లేదు.అబ్దుల్ రహీం గెనీ తిరుగుబాటు స్వరము ఇప్పుడు ఒక కొత్త తిరుగుబాటు స్వరం చైనాలో మారు మోగుతున్నది.త్వరలో చైనా 9 ముక్కలుగా, ఇంకా ఎక్కువ ముక్కలుగా విడిపోనుందని పరిశీలకులు స్పష్టంగా ప్రకటిస్తున్నారు. ఇంకా ఎక్కువ కాలము చైనా తమ సెన్సార్ పాలనను కొనసాగించలేదు.చైనా దేశం ముక్కలు ముక్కలుగా విడిపోయే వరకు, మన భారత దేశంలోని చైనా మానస పుత్రులు మావోయిస్టులకు తత్వం బోధపడదు.ఢిల్లీలోని జేఎన్టీయూ యూనివర్సిటీలో మన దేశ వ్యతిరేక శక్తుల ముఠా "భారత్ తేరే తుక్డే హెూంగే ఇన్షా అల్లా ఇన్షా అల్లా" అని గొంతెత్తినప్పుడు, ఈ కమ్యూనిస్టు బానిస శక్తులు పూనకమెత్తినట్టు ప్రవర్తించాయి.ఈ దేశంలోని సూడో అంబేద్కరిస్టులు, క్రిప్టో క్రిస్టియన్లు, సూడో దళిత శక్తులు, సూడో ప్రజాస్వామికవాదులు కమ్యూనిస్టు భావజాలంతో భారత వ్యతిరేక నినాదాలు ఇస్తూ వచ్చారు.కమ్యూనిజం కవచం తొడుక్కొని ఈ శక్తులు పనిచేసాయి.ఈ దేశ కమ్యూనిస్టులకు, ముఖ్యంగా మావోయిస్టులకు తత్వం బోధపడే సమయం దగ్గరపడింది. ప్రపంచంలో కమ్యూనిజం మాత్రమే నిజమైన సిద్ధాంతమని నమ్ముతూ వచ్చిన శక్తులన్నీ ఆచరణలో విఫలమయ్యాయి. కమ్యూనిజం ఒక చక్రం లాంటిది.

**- చలన శీలనం లేని కమ్యూనిజం ఒక జటిల పదార్థంగా మారింది. ఒక రకంగా చెప్పాలంటే జడత్వ స్థితికి చేరింది**

ప్రపంచం విభిన్న ఆలోచనలకు ఆవాసం. ప్రపంచం పరిణామాలను మూస పద్ధతిలో చూసే కమ్యూనిజం, మొత్తం ప్రపంచాన్ని తన చట్రంలో ఇరికించడానికి విశ్వప్రయత్నం చేసి విఫలమయింది కమ్యూనిజం.ప్రపంచాన్ని మార్చలేని కమ్యూనిజం చివరకు తనే మారిపోయింది.

**- ప్రపంచాన్ని మార్చడానికి వచ్చిన మాయా మశ్చీంద్రుని లాగా చివరికి కమ్యూనిజం తన స్వరూపాన్ని మార్చుకుంటూ వచ్చింది**

కమ్యూనిజం ఆచరణలో విఫలమయింది.కమ్యూనిజం ఇరుసుగా యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ గా ప్రపంచంలో ఒక ధ్రువంగా వెలసిన దేశం ముక్కలు ముక్కలై చివరికి రష్యా మాత్రమే మిగిలింది.అక్కడ కమ్యూనిజం తన రూపం మార్చుకున్నది.పోలాండ్ హాలండ్ క్యూబా మొదలుకొని చాలా దేశాల్లో ఒక వెలుగు వెలిగిన కమ్యూనిజం మసిబారిపోయింది.

**- ఇప్పుడు చైనా వంతు**

ఆలోచనను అణచి వెయ్యలేరు అని భారత దేశంలో గొంతులు చించుకునే కమ్యూనిస్టు శక్తుల మాట గనుక నిజమే అయితే, చైనాలో వినిపిస్తున్న ప్రజా గొంతుకలు ముందు ముందు చైనాను ముక్కలు ముక్కలుగా చేసుకొని తమ పాలనను కొనసాగించబోతున్నాయి. చైనాలోని మూలవాసులు, ఆదివాసులు, వనవాసులు, గిరి పుత్రులు తమ స్వపరిపాలన కొరకు, తమ స్వరాజ్యం కొరకు పోరాటాన్ని ఉధృతం చేశాయి,ఇంకా చేయబోతున్నాయి. ఫలితంగా చైనా విభజన కాబోతున్నది.చైనా ముక్కలు ముక్కలుగా విడిపోవడం ఖాయం అని పరిశీలకులు స్పష్టంగా ప్రకటించడం ప్రారంభమైంది.చైనా కమ్యూనిస్టు పార్టీ నియంతృత్వ స్వభావము పటా పంచలు కాబోతున్నది. చైనా ముక్కలు ముక్కలు కాబోతున్నది. చైనా తేరే తుకుడే హెూంగే ఇన్షా అల్లా ఇన్షా అల్లా.

# అర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాసం రుణాలు అందించాలి

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

**- కాంగ్రెస్ నాయకుల ప్రమేయం లేకుండా, అధికారులు పారదర్శకంగా ఎంపిక చేయాలి**
**- భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జే గంగాధర్**



ఆర్హులందరికి రాజీవ్ యువ వికాసం రుణాలు అందించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టి సీనియర్ నాయకులు గుజ్జే గంగాధర్ అన్నారు.
సోమవారం మండలం లోని వేములకుర్తి గ్రామంలో పార్టీ నాయకుల తో ఎర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతు రాజీవ్ యువ వికాసం పథకానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక షరతులు పెట్టి దరఖాస్తు దారులకు ఇబ్బంది కలగచేస్తున్నదని అన్నారు.రాష్ట్రంలో 16 లక్షల 20 వేల 441 మంది యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం 250 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని, లక్షల మందికి పథకం వర్తింపజేస్తామని ఆర్థిక మంత్రి శ్రీ భట్టి విక్రమార్క చెప్పారని, లబ్దిదారులు 16 లక్షల పైన మంది ఉన్నందున ప్రభుత్వము 15 వేల కోట్లు కేటాయించి దరకాస్తు చేసుకున్న ప్రతి నిరుపేద యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్దిచేకూర్చే విధంగా చూడాలని, ఇందులో కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులు ఎవరి ప్రమేయం లేకుండా అధికారులే పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని అన్నారు.
గ్రామీణ స్థాయిలో కొందరు పథకం ఇప్పిస్తానని చేతివాటం చూపించే అవకాశం ఉందని, అలాంటివి జరిగితే అర్హులైన యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఉన్నతస్థాయి అధికారులు తగిన ఆజమాయిషీతో , ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా యువవికాసం అభ్యర్థుల ఎంపిక పట్ల అప్రమత్తంగా వ్యవహరించి రుణాలు అందించాలని కోరారు.
ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు మాలేపు శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జీ కోటగిరి వెంకటస్వామి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి, బిజేపి నాయకులు అరె రమేష్, గుడ్ల నాగరాజు ,అరె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి భయాందోళనకు గురిచేయకండి

**కరపత్రం కోరుట్ల టౌన్**

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**




ప్రపంచ వ్యాప్తంగా కరోనా పేరిట జరిగిన విధ్వంసం మరువక ముందే మళ్లీ మనల్ని భయాందోళనకు గురిచేసే గందరగోళం పునరావృతం అవుతుందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు.సోమవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ కేవలం భయాందోళన వల్లే చాలా మంది గతంలో మృతి చెందారని ఇకపై అలాంటి సమస్యలు రాకూడదని, దానికి దేశ పౌరులుగా మనందరి బాధ్యతగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న పుకార్లు ఫార్వర్డ్ చేయకూడదని అన్నారు. నిజమైన సంఘటనలు అయినా పదేపదే పోస్టులు పెట్టడం వల్ల భయం పెరిగి బాధితులు భయపడే ప్రమాదముందని, దీనివల్ల తీవ్ర ప్రాణనష్టం జరుగుతుందని అన్నారు.
గతంలో మనందరం ఈ ఉపద్రవం చవి చూశామని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు, వైద్యులు వారి సిబ్బంది, పోలీసులు, రెవెన్యూశాఖ మరియు పాత్రికేయులు ప్రజలను అప్రమత్తం చేయడంలో వారిని రక్షించడంలో కీలక పాత్ర పోషించారని భవిష్యత్తులో కూడా వారి సేవలు వుంటాయని ఆశించారు.
అలాంటప్పుడు సోషల్ మీడియాలో వ్యాపార దృక్పథంతో,అత్యుత్సాహంతో,అనాలోచితంగా పెట్టే పోస్టుల వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతారని అన్నారు.
ఈ ఉత్పాతం నుండి లబ్ది పొందాలని చూడడం కొందరు మానుకోవాలని పేట భాస్కర్ సూచించారు.

# ఇబ్రాహీంపట్నం తహశీల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రాహీంపట్నం మండల తహసీల్దార్ గా శ్రీ వరప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు సమక్షంలో ఇబ్రహింపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు తహశీల్దార్ వరప్రసాద్ ను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ ,తిమ్మపుర్ సహకారసంఘం చైర్మన్ బాస శ్రావణ్ , ఎస్సి సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా వచ్చిన తహశీల్దార్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం మే 28 2025

# యువజన కాంగ్రెస్ నాయకుల వినతి పత్రం ఇవ్వాల్సింది బండి సంజయ్ కాదు మీ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి ఇవ్వండి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 27**
జమ్మికుంట పట్టణంలో జరిగిన మీడియా సమావేశంలో లో గట్టు సాయిరాం మాట్లాడుతూ నిన్న కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్లో కొత్తపల్లి నుండి జమ్మికుంటకు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగతిన నిర్మాణం ప్రారంభించాలని వినూత్నంగా వినతి పత్రం అందజేశామని చెప్పుకునే కొందరు నాయకులకు మేము చెప్పేదొకటే బండి సంజయ్ కుమార్ జమ్మికుంట రైల్వే స్టేషన్ కి ఎనలేని నిధులు కేటాయించి చాలా బాగా అభివృద్ధి చేశారు అలాగే జమ్మికుంటలో గత సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గానీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గానీ ఏ ఒక్క ప్రభుత్వం కూడా ఇవ్వలేనటువంటి నిధులు ఆగనటువంటి రైళ్లు ఈరోజు బండి సంజయ్ కుమార్ వచ్చినాక ఎన్నో రైళ్లు జమ్మికుంటలో ఆల్టింగ్ ఉంటుంది జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధి చెందుతుంది కానీ వీటి గురించి తెలుసుకొలేని కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు వారికి ఏం చేయాలో అర్థం కాక



ఏదో ఒక రకంగా బిజెపి ప్రభుత్వం పైన మరియు బండి సంజయ్ కుమార్ పైన వ్యతిరేకత రావాలని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అంతే కాకుండా ఈ యొక్క తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి బండి సంజయ్ అన్న ఏ విధంగా అభివృద్ధి చేశారో తెలుసు అని ఆయన అన్నారు కనీసం ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా అభివృద్ధి ఏడ కనపడట్లేదు ఇప్పటికీ కొన్ని శాఖలలో మంత్రులను నియమించకపోవడం ఆ యొక్క శాఖలకు అవమానకరం అలాగే ఎలక్షన్లు రాకముందుకు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటికీ నాతో ప్రభుత్వం నడపడం అయితలేదని చెప్పడం చాలా హాస్యాస్పదం మీరు వినతి పత్రం ఇవ్వాల్సింది బండి సంజయ్ అన్నకు కాదు మీ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇవ్వాల్సిందని ఆయన హేద్దేవా చేశారు పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మా ప్రభుత్వం ఉన్నప్పటికీ మా ప్రభుత్వ లో ఉన్న అధికారులతోనే మాట్లాడి ఎన్నో అభివృద్ధి పనులు చేపిస్తున్నారు కానీ మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేల కు వాళ్లకు వాళ్లకే అధికారం కోసం పోరాడుకుంటున్నారు తప్ప రాష్ట్ర ప్రజానీకానికి ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలో గాలికి వదిలేసి పదుల కోసం కొట్టుకుంటున్నారు అని ఆయన అన్నారు కానీ ఇంకొకసారి బండి సంజయ్ కుమార్ ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో కొత్త గణపతి రెడ్డి ,దేవులపల్లి నవీన్ ,వంశీ, రమేష్ ,గణేష్ ,యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు

# మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా పండ్లు, వాటర్ బాటిల్స్ మరియూ స్వీట్ల పంపిణీ

**కరపత్రం ప్రతినిధి వేములవాడ మే 27**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1495 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో మంగళవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన, పండ్ల, స్వీట్ల మరియూ వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా పెళ్లిరోజు సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు కన్నయ్య దంపతులు, కూతురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భువనగిరి వాస్తవ్యులు వనం రవళి కిరణ్ దంపతులు, అమావాస్య సందర్భంగా కరీంనగర్ వాస్తవ్యులు పాత రాదాకిషన్ పావని దంపతులు, జగిత్యాల వాస్తవ్యులు రుద్రంగి రాఘవేంద్ర శర్మ పావని దంపతులు ఎల్లారెడ్డిపేట వాస్తవ్యులు కదిరె మహిపాల్ గౌడ్ కుటుంబ సభ్యులు, పబ్బ కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప



సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి




సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ ప్రతాప నటరాజు, పాత సంతోష్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని

## - బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 27**
పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ పాలకుల తరహాలోనే విద్యార్థులకు కాంగ్రెస్ అన్యాయం చేయాలని చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపులు నిలిపివేసి ముందుగా పేద బడుగు బలహీన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఇంటర్ డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ వృత్తి విద్యా కోర్సుల సంబంధించిన రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల మంది విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు చెల్లింపులు నిలిచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు.. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలో విద్యార్థులు పరీక్షలు రాయక, మరి కొంతమంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ కొరకు కళాశాలల చుట్టూ తిరుగుతూ మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. అదే



విధంగా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర ఫీజుల వసూలు చేయలేక ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్ మెంట్ రాక కళాశాల సిబ్బందికి జీతాలు ఇవ్వలేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. విద్యార్థుల, కళాశాల యాజమాన్యం లను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. లోగడ టిఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యార్థులను హరి గోస పెట్టింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పంతాలో కొనసాగుతున్నట్టు కనిపిస్తుందని , అధికారంలోకి వచ్చిన 18 నెల నుండి విద్యార్థుల ఉసురు పోసుకుంటుందని ఘాటుగా విమర్శించారు. రియంబర్స్మెంట్లు రాకపోవడంతో చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న నాలుగు వేల కోట్ల ఫీజు బకాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎన్నం ప్రకాష్ డిమాండ్ డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ , మెస్ చార్జీలు, బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలని, ప్రైవేటు యూనివర్సిటీలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు అందరినీ ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి టెంపుల్, కాలనీ ప్రజల అవసరాల కోసం బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్..

## - బండి సంజయ్ కికృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ బాధ్యులు, కాలనీ ప్రజలు.

**కరపత్రం ప్రతినిధి తిమ్మాపూర్ మే 27**
తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయము, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు, శ్రీ



వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి గుడి , స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం దేవాలయ, కాలనీ చౌరస్తాలో బోర్ వేయించాలని వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో తప్పకుండా బోరు వేయిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ వెల్ వేసినందుకు దేవాలయ, కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర లు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు దేవాలయ కమిటీ , కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా డాక్టర్ బెజ్జంకి రవీందర్ జన్మదిన వేడుకలు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ మే 27**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, కరోనా కష్టకాలం నుండి ట్రస్టు ద్వారా చేసే అన్నదాన, సేవాకార్యక్రమా లకు తన విలువైన సమయాన్ని సేవకు కేటాయిస్తూ, సేవా పురస్కార్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ గౌరవ డాక్టరేట్ అవార్డులు పొందిన డాక్టర్ రవీందర్ జన్మదిన వేడుకలను ట్రస్ట్ ఆధ్వర్యంలో కేక్ చేయించి పేదలకు అన్నార్తులకు కేకుతో పాటు స్వీట్లు, అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, సన్మాన గ్రహీత డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, పాత సంతోష్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# జీఎంను కలిసిన సెక్టర్.2 హెడ్ మాస్టర్

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 27:**
సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టర్.2 హెడ్ మాస్టర్ గా భాద్యతలు చేపట్టిన బి.సంతోష్ మంగళవారం అర్జీ 1 ఏరియా జిఎం లలిత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి పాఠశాల ద్వారా




నాణ్యమైన విద్యను అతి తక్కువ ఫీజుతో అందిస్తున్నామని, విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సింగరేణికి మంచి పేరు తీసుకొని వచ్చేల విధ్యార్థులకు మంచి ఉన్నత విధ్యను భోధించాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందించేందుకు ఆర్జీ 1 యాజమాన్యం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని, విద్యార్థులు బాగా చదివి, మంచి అవకాశాలు అందిపుచుకోనేలా వారిని తీర్చిదిద్దాలని జిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్, కరస్పాండెంట్ డి.కిరణ్ బాబు, సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో యువకుడి మృతి

## - రుద్రవరం గ్రామంలో విషాదఛాయలు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ మే 27**
వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ్ (26) అనే యువ గొర్లకాపారి మంగళవారం చోటు చేసుకున్న పిడుగుపాటు ఘటనలో దుర్మరణం చెందాడు. ఈ ఘటన ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామ శివారులో జరిగింది. లక్ష్మణ్ తలపైన పిడుగుపాటు జరిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్టు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం





అలుముకుంది. స్థానికులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# విత్తన దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి పట్టణ సిఐ



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 27**
జమ్మికుంట మండలం లోని విత్తన దుకాన్మలలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ స్థానిక వ్యవసాయాధికారికి ఖాదర్ హుస్సేన్ లతో కుడినా మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించారు.రైతులకు విత్తనాలను ఎంఆర్పి ధరలోనే అమ్మాలని తెలియజేసారు.స్టాక్ రిజిస్టర్ మరియు స్టాక్ బోర్డును ప్రతిరోజూ నవీకరించాలి. రైతుల కోసం అవుట్‌లెట్ ముందు స్టాక్ బోర్డును ప్రదర్శించాలి.నాణ్యమైన విత్తనాలను మాత్రమే పంపిణీ చేయాలి. రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి.ప్రతి బిల్లుపై రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలి. విత్త నాల యొక్క లాట్ నంబర్ బిల్లులో పొందుపరాచలి అని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ తెలియజేశారు.